క్లుప్తంగా

130 మందికి నేత్ర పరీక్షలు



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, నిర్వాహకులు

పాలకొండ రూరల్: మండలంలోని గొట్ట మంగళాపురంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ అనుబంధ రంగాలు సంయుక్తంగా శనివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కిమ్స్ వైద్య సిబ్బంది నేతృత్వంలో 130 మంది బాధితులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేశారని నిర్వాహకులు మజ్జి వీరన్నాయుడు, బబ్బాది శివ, జి.రవి, బి.బాషా, తదితరులు తెలిపారు.

అమ్మవలసలో సెర్ప్ అడిషినల్ సీఈఓ పర్యటన

పాచిపెంట: మండలంలో సెర్ప్ అడిషినల్ సీఈఓ పర్యటన శ్రీరాములునాయుడు శనివారం పర్యటించారు. మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాధులు, వార్షిక అప్పులపై వివరించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చైతన్యవంతంగా ఉండాలని తెలిపారు. సెర్ప్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖకు సీసీ కెమెరాల వితరణ



సీసీ కెమెరాలు వితరణ చేసిన షణ్ముఖతో ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు

పార్వతీపురం రూరల్: నేరాల అదుపులో.. కనిపెట్టడంలోనూ.. శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు క్రియాశీలకు పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లి షణ్ముఖ అనే యువకుడు జిల్లా పోలీసు శాఖకు రూ.1.20వేలు విలువ చేసే సీసీ కెమెరాలను అందజేశారు. ఈ మేరకు నేరాలను అదుపు చేసేందుకు ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాలను వితరణ చేసినందుకు షణ్ముఖను ఎస్పీ పోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సత్కరించారు. వితరణగా ఇచ్చిన 40 సీసీ కెమెరాలు, డీవీఆర్‌లను వాటికి కావాల్సిన పరికరాలను పాచిపెంట మండల పరిధిలో, మరికొన్ని గ్రామాల్లో ఉపయోగించనున్నట్టు ఎస్పీ తెలిపారు. సామాజిక స్పృహతో షణ్ముఖ సీసీ కెమెరాలు వితరణకు ముందుకు రావడంతో ఆయన సేవా దృక్పథాన్ని కొనియాడారు.

1226 కెమెరాల ఏర్పాటు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిఘా నిమిత్తం 1226 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ 2015 ప్రకారం వ్యాపార సముదాయాల యాజమాన్యం వారు, విద్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఇతర సముదాయాల వద్ద కెమెరాలను తప్పనిసరిగా నిర్వాహకులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ అంకితా సురానా, ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, ఎస్‌బీ సీఐ రంగనాథం, డీసీఆర్‌బీ సీఐ ఆదాం, సీఐలు అప్పలనాయుడు, రామకృష్ణ, ఏఆర్‌ఐలు నాయుడు, రాంబాబు, ఎస్‌ఐ వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంపై తహసీల్దార్ దర్యాప్తు

మక్కువ: సాక్షి సంతకం పెట్టాలని నమ్మబలికి భూమిని రైతుకు తెలియకుండా రెండున్నర ఎకరాల మెట్టు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న బాధితుల ఆరోపణపై పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో తహసీల్దార్ షేక్ ఇబ్రహీం శనివారం విచారణ చేశారు. బాధితులు దీసరి అప్పలస్వామి, ఆయన కుమారుడు వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం మక్కువ మండలం ఎస్.పెద్దవలస గ్రామానికి చెందిన పూడి తిరుపతిరావు తమ పొలం పక్కనే తాను కొంత సాగు భూమిని కొనుగోలు చేశానని, సాలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉందని, సాక్షి సంతకం కోసం రావాలని కోరగా వెళ్లామని తెలిపారు. తమకు భోజనం ఖర్చుల కోసం రూ.2వేలు అందించి సబ్ రిజిస్టర్ నగదు ఇచ్చారని అడిగితే ఇచ్చారని చెప్పమనగా తాము చెప్పామని వాపోయారు. ఇటీవల డ్రిప్ ఇరిగేషన్ కోసం దరఖాస్తు చేసేందుకు, సచివాలయానికి వెళ్లి వన్ బీ తీయగా సర్వే నంబరు 266 - 1లో 2.50 ఎకరాల భూమిని పూడి తిరుపతిరావుకు తాము అమ్మినట్టు ఉందని సచివాలయ సిబ్బంది చెప్పగా అవాక్కయ్యామని తెలిపారు. తాము తిరుపతిరావును ప్రశ్నించగా పొరపాటు జరిగిందని, తమ భూమి అప్పగిస్తానని చెప్పి ఆరు నెలలు దాటినా అప్పగించలేదన్నారు. మళ్లీ అడగ్గా మీ దిక్కున్నచోట చెప్పుకోండని తిరుపతిరావు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బాధిత గిరిజన రైతులు వాపోయారు. దీనిపై బాధితులు ఉన్నతాధికారులను ఆశ్రయించగా విచారణ చేపట్టారు. ఈ విషయమై ఎవరైతే దోషులని తేలితే వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామని తహసీల్దార్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ..
ప్రభుత్వ కళాశాలల హవా..



- మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులు
- శతశాతం ఫలితాల సాధన
- విద్యార్థులకు అభినందనల వెల్లువ

పాలకొండ రూరల్: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు హవా కొనసాగించారని స్థానిక బాలు జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ హరగోపాల్ తెలిపారు. శనివారం విడుదలైన ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 82.81 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రథమ ఇంటర్‌లో 230 మంది విద్యార్థులకు గాను 150 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 192 మంది విద్యార్థులకు గాను 159 మంది విజయం సాధించారు. సెకెండియర్‌లో సవర రాణి (బైపీసీ, 931) కళాశాల టాపర్‌గా నిలిచింది. ఒకేషనల్ విభాగంలో ఎస్.దమయంతి 928.. ప్రథమ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ నుంచి డి.ఉజ్వల 434.. ఒకేషనల్‌లో ఎస్.యష్‌కుమార్ 481 మార్కులు సాధించారు.

65 శాతం ఉత్తీర్ణత..



కె.రుహాన్సీ (971/1000)



పి.పూజిత (930/1000)

వీరఘట్టం: ఇంటర్మీడియర్ ఫస్టియర్ ఫలితాల్లో వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 151 మంది విద్యార్థులకు గాను 99 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే సెకెండియర్‌లో 96 మంది విద్యార్థులకు గాను 86 మంది విద్యార్థులు పాసయ్యారు. కె.రుహాన్సీ (ఎంపీసీ, 971/1000), పి.పూజిత (బైపీసీ 930/1000), ఎస్.మానస (ఎంపీసీ 448/470) టాపర్లుగా నిలవగా.. వీరిని ప్రిన్సిపాల్ త్రినాథ్, అధ్యాపకులు అభినందించారు.

బాలికల కళాశాల నుంచి...



సవర రాణి (926)



ఎస్.దమయంతి (928)



టి.నిరీక్షణ్ (885)



ఎస్.యష్‌కుమార్ (481)



డి.ఉజ్వల(434)



శ్రీకన్య (941)



దుర్గాప్రసాద్(813)

ప్రభుత్వ బాలికల కళాశాలలో ప్రథమ ఇంటర్ పరీక్షలకు 182 మంది హాజరుకాగా 120 మంది.. ద్వితీయ ఇంటర్‌లో 141 మందికి 97 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్. మధులత (ఎంపీసీ, 896).. ఎ.పుష్ప (బైపీసీ, 878).. ఒకేషనల్ విభాగంలో ఎం. కస్తూరి 956, వి. ప్రేమలత 927 మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ బొబ్బిలి రేణుక తెలిపారు. అలాగే ఎన్. అను (బైపీసీ, 431), పి.ఐశ్వర్య (ఎంపీసీ 431), ఎల్.రుషిత (ఎంపీసీ, 426) టాపర్లుగా నిలిచారు.

రైతుబిడ్డకు 988 మార్కులు..



శిర్లాపు సాయి దినేష్‌కుమార్ (988/1000)

వీరఘట్టం: మేజర్ పంచాయతీలోని ముచ్చర్ల వీధికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, రైతు శిర్లాపు జగన్ మోహన రావు కుమారుడు సాయి దినేష్‌కుమార్ ఇంటర్‌లో సత్తా చాటాడు. ఎంపీసీ గ్రూప్‌లో 988 మార్కులు సాధించాడు. ఖరగ్‌పూర్ ఐఐటీలో సాటు సాధించడమే తన లక్ష్యమని సాయి దినేష్‌కుమార్ తెలిపాడు.



కె.వినయ్ (ఎంపీసీ 430)



కుసుమాంజలి (బైపీసీ 423)



వై.అంజలి (బైపీసీ 948)



పి.స్పందన (బైపీసీ 946)



కె.ఆర్.ఎన్.సత్యశ్రీ (989)



బి.అనూష (433)



బి.స్పందన (951)



పి.శశిరేఖ (940)

కొమరాడ: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. 139 మంది ఫస్టియర్ విద్యార్థుల్లో 135 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 128 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే 148 మంది సెకండియర్ విద్యార్థుల్లో 143 మంది పరీక్షలకు హాజరుకాగా 142 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఒకేషనల్‌కు సంబంధించి 21 మంది ఫస్టియర్ విద్యార్థులకు 16 మంది పరీక్షలకు హాజరవ్వగా వారిలో 15 మంది ఉత్తీర్ణత పొందారు. 21 మంది ఒకేషనల్ సెకండియర్ విద్యార్థుల్లో 18 మంది విద్యార్థులు హాజరవ్వగా వారంతా ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, బోధనా సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇదిలా ఉంటే కేజీబీవీకి సంబంధించి, ఫస్టియర్ 36 మంది విద్యార్థులకు గాను 36 మంది, సెకండియర్ 39 మంది విద్యార్థులకు గాను 38 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన 73 మంది విద్యార్థులూ ఉత్తీర్ణత సాధించారు.

జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి జూనియర్ కళాశాలలో ఎంపీసీలో 31 మందికి 31, బైపీసీలో 30 మందికి 30, సీఈసీలో 16 మందికి 15, హెచ్ఈసీలో 10 మందికి 9 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.రమణ తెలిపారు.

గుమ్మలక్ష్మీపురం: భద్రగిరి ఏపీటీడబ్ల్యూఆర్(గర్ల్స్) జూనియర్ కళాశాల నుంచి ఫస్టియర్ పరీక్షకు మొత్తం 133 మంది విద్యార్థినులు హాజరు కాగా 132 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎంపీసీ గ్రూపునకు చెందిన బిడ్డిక అనూష 433 మార్కులు సాధించింది. అలాగే సెకెండియర్ పరీక్షలకు మొత్తం 141 మంది విద్యార్థినులు హాజరు కాగా 140 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బైపీసీ గ్రూపునకు చెందిన బిడ్డిక స్పందన 951 మార్కులు సాధించింది. ఏపీటీడబ్ల్యూఆర్(బాయ్స్) జూనియర్ కళాశాల నుంచి ఫస్టియర్ పరీక్షలకు 119 మందిహాజరవ్వగా 119 మందీ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎంపీసీ గ్రూపునకు చెందిన బూరి సాయికృష్ణ 437 మార్కులు సాధించాడు. అలాగే సెకెండియర్ పరీక్షలకు మొత్తం 121 మంది హాజరు కాగా 120 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బైపీసీ గ్రూపునకు చెందిన గోరపాడు రామ్‌చరణ్ 957 మార్కులు సాధించాడు. గుమ్మలక్ష్మీపురం కేజీబీవీలో 39 మంది ఫస్టియర్ విద్యార్థుల్లో 38 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో హెచ్ఈసీ గ్రూపునకు చెందిన ఎం.సుకువాసిని 444 మార్కులు సాధించింది. అలాగే సెకెండియర్ పరీక్షలకు హాజరైన 36 మందిలో 35 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో హెచ్ఈసీ గ్రూపునకు చెందిన ఎల్.వసంత 862 మార్కులు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మొత్తం 209 మంది ఫస్టియర్ విద్యార్థుల్లో 170 మంది ఉత్తీర్ణులయ్యారు.

వీరిలో బైపీసీ గ్రూపునకు చెందిన కోలక అనిత 377 మార్కులు సాధించింది. సెకెండియర్ పరీక్షలకు 174 మంది విద్యార్థులు హాజరు కాగా 152 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బైపీసీ గ్రూపునకు చెందిన పువ్వల శశిరేఖ 940 మార్కులు సాధించింది.

శతశాతం ఉత్తీర్ణత..



ఎస్.కీర్తన (967/1000)



డి.రోహిణి (921/1000)



ఎం.స్రవంతి (456/470)



జి. అరుణకుమారి (444/470)

వీరఘట్టం: మండలంలోని రేగులపాడు కేజీబీవీలో సెకెండియర్ పరీక్షలకు (ఎంపీసీ) 11 మంది హాజరు కాగా అందరూ పాసయ్యారు. వీరిలో ఎస్.కీర్తన 967 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. డి.రోహిణి 921 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే ఫస్టియర్‌లో 97 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.వీరిలో ఫస్ట్ ఎంపీసీ విద్యార్థిని ఎం.స్రవంతి (456/470), జి.అరుణకుమారి (444/470) టాపర్లుగా నిలిచారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ ఉషారత్నకుమారి అభినందించారు.

వృత్తి విద్యాకోర్సుల విద్యార్థినుల ప్రతిభ



పి.ఇందు (486)



ఎస్.శ్రావణి (476)



ఎస్.భువనేశ్వరి (475)



ఎస్.హారిక (966)

సీతంపేట: స్థానిక బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో వృత్తివిద్యా కోర్సు (అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్) చదువుతున్న విద్యార్థినులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో 19 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ పాసయ్యారు. దీనిలో 18 మంది ఏ గ్రేడ్, ఒక్కరు మాత్రమే బి గ్రేడ్ సాధించారు. పెద్దింటి ఇందుకు (486), ఎస్.శ్రావణి (476), ఎస్.భువనేశ్వరి (475) ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో 25 మంది పరీక్షలకు హాజరుకాగా అందరూ ఏ గ్రేడ్‌లో పాసయ్యారు. ఎస్.హారిక 966 మార్కులతో టాపర్‌గా నిలిచింది.

గిరిజన గురుకులాల్లో మెరుగైన ఫలితాలు..

సీతంపేట: ఐటీడీఏ పరిధిలో గిరిజన గురుకుల కళాశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 496 మంది పరీక్షలకు హాజరుకాగా.. 435 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 463 మందికి గాను 432 మంది పాసయ్యారు. మల్లి ప్రతిభా కళాశాలలో ఫస్టియర్‌లో 98.59 శాతం.. సెకెండియర్‌లో శతశాతం ఫలితాలు సాధించారు. అలాగే బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో 96.36 శాతం ఫలితాలు సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 97.45 శాతం ఫలితాలు సాధించారు.

సత్తా చాటిన అమ్మాయిలు..



ముర్ల తేజేస్విని (బైపీసీ-937)



దామోదర సౌమ్య (సీఈసీ-898)

భామిని: ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిల హవా కొనసాగింది. ఏపీ మోడల్ స్కూల్‌లో ద్వితీయ ఇంటర్‌లో 86 శాతం ఫలితాలు వచ్చాయి. 98 మంది విద్యార్థులకు 84 మంది పాసయ్యారని ప్రిన్స్‌పాల్ ఆర్.శివకుమార్ తెలిపారు. బైపీసీలో ముర్ల తేజేస్విని 937 మార్కులు, సీఈసీలో దామోదర సౌమ్య 898 మార్కులు సాధించారు. ప్రథమ ఇంటర్‌లో 107 మందికి 67 మంది పాసయ్యారు. ఎంపీసీలో భూరాడ హారిక 453 మార్కులు, బైపీసీలో ఆయిక విజయ 432 మార్కులు, సీఈసీలో బొరి సంజనా 434 మార్కులతో సత్తా చాటారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్.కీర్తి 941(ఎంపీసీ), ఎన్.గంగ 956 (బైపీసీ), జి. సోనాలి 871 (సీఈసీ), జి. శ్రీధర్ 816 (హెచ్ఈసీ) మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు.

గిరిజన రైతులతో సమావేశాలు



గిరిజన రైతులతో మాట్లాడుతున్న ఎఫ్‌డీఓ గోపీకృష్ణ

భామిని: మండలంలోని మనుమకొండ, పాలవలస, నల్లరాయిగూడలలో గిరిజన రైతులతో మత్స్యశాఖ డివిజనల్ అధికారి డబ్బీరు గోపీకృష్ణ శనివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ధాత్రి అభిజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకంపై అవగాహన కల్పించారు. పెంపకందారులకు అవసరమైన వలలు, ఐస్‌బాక్సులు, వాహనాల కసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్‌హెచ్‌జీలు, మత్స్యకార సంఘాలు, రైతు సమాఖ్యలు, వన్‌ధన్ కేంద్రాల సభ్యులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. సమావేశాల్లో సర్పంచ్‌లు నిమ్మల కేశవ, బిడ్డిక తమ్మారావు, మత్స్యకార సిబ్బంది కె.ఆదినారాయణ, శోభన్, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖీ నది తీరానున్న వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాలు మూడు రోజులు నిర్వహించడానికి వీలుగా యాగ పూజలను ప్రారంభించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.



యాగ పూజల్లో పాల్గొన్న భక్తులు

సత్యసాయి విద్యార్థుల ప్రతిభ..



ఇంటర్ ఫలితాల్లో రాణించిన విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

పాలకొండ రూరల్: పట్టణంలోని సత్యసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారని ప్రిన్స్‌పాల్ బి.ప్రకాశరావు తెలిపారు. శనివారం విడుదలైన ఫలితాల్లో ద్వితీయ ఇంటర్‌లో కె.గుణశ్రీ వెయ్యికి 988 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందని చెప్పారు. ప్రథమ ఇంటర్ ఎంపీసీలో ఎస్.అక్షయతో పాటు మరో 11 మంది విద్యార్థులు 460 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అకడమిక్ అడ్వైజర్ బి.లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ డి.వెంకటరమణ, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

తమ్మినాయుడు విద్యార్థుల హవా..

పాలకొండ రూరల్: నగరంలోని తమ్మినాయుడు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో హవా చాటారని ప్రిన్స్‌పాల్ ఎ.తిరుపతిరావు తెలిపారు. తాజా ఫలితాల్లో ప్రథమ ఇంటర్ ఎంపీసీ విభాగంలో తమ విద్యార్థి మజ్జి తులసి 470కి గాను 465 మార్కులు.. ద్వితీయ బైపీసీలో కె.ప్రహర్షిణి వెయ్యికి 985 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ ఎంపీసీలో ఎస్.యమున 986, ప్రథమ బైపీసీలో బి.మాగ్నేష్ 433, ఎంపీసీలో ప్రియాంక 464 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. 400 మార్కులు దాటిన విద్యార్థులు 70 మంది, 900 మార్కులు దాటిన విద్యార్థులు 85 మంది ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను కళాశాల, విద్యాసంస్థల అధ్యక్షులు శెట్టి నారాయణమ్మ, ఇన్‌చార్జ్ వి.అనిల్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.



తమ్మినాయుడు కళాశాల విద్యార్థుల విజయకేతనం

కార్పొరేట్ తీరుతో బేజారు!

- ఉపాధ్యాయులు, సిబ్బందిపై అడ్మిషన్ల కత్తి
- లక్ష్యాల పేరిట తీవ్ర ఒత్తిడి
- కార్పొరేట్ విద్యా సంస్థల తీరిది

పార్వతీపురం: విద్య వ్యాపారంగా మారిన తరుణంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నాయి. కార్పొరేట్ హంగులతో తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు పెంచుకోవడానికి లేని వసతులు ఉన్నట్లు చెబుతూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. ఉపాధ్యాయులు, సిబ్బందికి కూడా అడ్మిషన్లు చేయాలని యాజమాన్యం లక్ష్యాలను విధిస్తున్నారు. అడ్మిషన్లు చేస్తే సెలవుల్లో జీతాలు ఇస్తామని, ఉద్యోగం సైతం పదిలంగా ఉంటుందని యాజమాన్యాలు చెబుతున్నాయి. దీంతో పని చేసే ఉపాధ్యాయులు, సిబ్బంది తమ లక్ష్యాలను పూర్తి చేసేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. మండుటెండల సైతం లెక్క చేయకుండా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కేంపైన్ నిర్వహిస్తూ మీ పిల్లలను మా విద్యా సంస్థలో చేర్పించండని ప్రాధేయపడుతున్నారు.



అడ్మిషన్ల వేట

ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల సిబ్బంది అడ్మిషన్ల వేట మొదలు పెట్టారు. పీఆర్‌ఓల పేరుతో సిబ్బందిని నియమించుకొని పదో తరగతి చదువుతున్న విద్యార్థుల చిరునామాలను సేకరించి వాళ్ల ఇళ్లకు వెళ్లి తమ కళాశాలలో చేర్పించాలంటూ తల్లిదండ్రులను వేడుకుంటున్నారు. ఇప్పుడే అడ్మిషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ వస్తుందని, ఆలస్యమైతే ఫీజులు పెరుగుతాయని తల్లిదండ్రులను నమ్మిస్తున్నారు. మా కళాశాలలో చేర్పిస్తే మీ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత మాదని వివరిస్తూ తల్లిదండ్రులకు వివరిస్తున్నారు.

లక్ష్యాలతో సిబ్బందిపై ఒత్తిడి

“ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విధులు నిర్వహించే బోధన, బోధనేతర సిబ్బందికి అడ్మిషన్ల టార్గెట్లు ఇవ్వడం శోచనీయం. చాలీచాలని జీతం, వెట్టి చాకిరితో సతమతమవుతున్న వారిపై అదనపు టార్గెట్లు ఇవ్వడం మరింత ఇబ్బందికరం. ప్రవేశాలకు టార్గెట్లు ఇచ్చి సిబ్బందిపై ఒత్తిడి చేయడం సరికాదు. ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ సంస్థలపై విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.”

– నాని, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, పార్వతీపురం మన్యం జిల్లా

మోసపోవడం తల్లిదండ్రుల వంతు

ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రత్యేకతలను గ్రాఫిక్స్‌లో చూపించడంతో తల్లిదండ్రులు ఆకర్షణలో పడి మోసపోవడం పరిపాటిగా మారుతుంది. తమ విద్యా సంస్థలలో ఉన్న సౌకర్యాలను వివరించి ఊహా లోకంలోకి దించుతుంటారు. రోజువారీ టెస్టులు, ప్రతీ రోజు స్టడీ అవర్స్, కంప్యూటర్, లైబ్రరీ, ల్యాబ్, ప్రతీ పండగకు సెలబ్రేషన్స్, ఆటపాటలతో పాటు కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యోగుల బదిలీ అయితే అదే చోట బ్రాంచ్‌కు విద్యార్థుల బదిలీ సౌకర్యం కల్పిస్తామని కార్పొరేట్ స్కూళ్ల సిబ్బంది, పీఆర్‌ఓలు వివరిస్తున్నారు. విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకొని కట్టించుకొనే వరకు పాఠశాల ఫీజు మాత్రమే చెబుతారు. తరువాత యూనిఫాం, బుక్స్ ఫీజు అంటూ ముక్కు పిండి వసూళ్లు చేస్తుంటారు. అయితే చేసేది లేక కళాశాలలకు ఫీజులను చెల్లిస్తుంటారు.

అభినందనలు

వీరఘట్టం: పంచాయతీ కార్యదర్శుల సంఘ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన నడుకూరు పంచాయతీ కార్యదర్శి బొత్స కోటేశ్వరరావును ఎంపీడీఓ బి. వెంకటరమణ శనివారం ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మండల పరిధిలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు కూడా కోటేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.